ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.03.2024 సమయం: 1905 గంటలు

**1.కొవిడ్ సంక్షోభం నుండి దేశం బయటపడేందుకు ప్రభుత్వం తీసుకున్న సమయోచిత నిర్ణయాలు, ఆర్థిక సంస్కరణలు దోహదపడ్డాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.**

**2. ఉల్లి ఎగుమతులను తదుపరి ఆదేశాలు జారీ అయ్యే వరకు నిషేధిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.**

**3. క్షయ వ్యాధి కారకమైన బ్యాక్టీరియం ను కనిపెట్టిన రోజు అయిన సందర్భంగా ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా క్షయ వ్యాధి నివారణ దినోత్సవం జరుపుకుంటున్నారు.**

**4. Russiaలో ఉగ్రవాద దాడిలో మరణించిన 133 మంది మృతుల గౌరవ సూచకంగా ఈరోజు జాతీయ సంతాపం పాటిస్తున్నారు.**

**NIRMALA SITHARAMAN:** -కొవిడ్ సంక్షోభం నుండి దేశం బయటపడేందుకు ప్రభుత్వం తీసుకున్న సమయోచిత నిర్ణయాలు, ఆర్థిక సంస్కరణలు దోహదపడ్డాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఈ రోజు బెంగళూరులో జరిగిన థింకర్స్ ఫోరమ్ సమావేశంలో మంత్రి మాట్లాడారు. కొవిడ్ మహమ్మారి కాలంలో భారత్ పోషించిన పాత్రను అంతర్జాతీయ సమాజం గుర్తించిందని, చెబుతూ భారత్ వేగంగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిదని అన్నారు. 2020 - 2022 మధ్య

కాలంలో, అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ సంక్షోభానికి ఎదుర్కొంటోందని ఆహారధాన్యాలు, ఇంధనం, ఎరువుల ధరలు పెరిగాయని, సంక్షోభ సమకాలంలో ఎన్నో దేశాలకు బాసటగా నిలిచిన అనేక దేశాలు కూడా రెండంకెల ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్నాయని చెప్పారు., మార్కెట్ డిమాండ్ తగ్గి, వడ్డీ రేట్లు పెరిగి ఆర్థిక వ్యవస్థ మాంద్యం వైపు పయనిస్తుండగా, భారత్ పేదలకు ఆహారధాన్యాలను అందించి, MSMEలకు సహాయం అందించి, మహిళలు, వృద్ధులకు భరోసా కల్పించి, కోవిడ్ టీకాలను అందించిందని తెలిపారు., ఆర్థిక సంస్కరణలు చేపట్టడం ద్వారా, సులభతర వ్యాపారం మెరుగైందని తెలిపారు. దేశంలోని పారిశ్రామికవేత్తలు, రైతులు, యువత చేసిన ప్రయత్నాల కారణంగా ఆర్థిక వ్యవస్థ కోలుకుందని చెప్పారు.

ONION EXPORT:

-ఉల్లి ఎగుమతులను తదుపరి ఆదేశాలు జారీ అయ్యే వరకు నిషేధిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఉల్లిపాయలు, దేశీయ మార్కెట్లో అందుబాటులో ఉంచడం, పెరుగుతున్న ధరలను పెరుగుదలను నియంత్రించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ డీజీఎఫ్ టీ ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉల్లిపాయల ఎగుమతిపై మార్చి 31, 2024 వరకు ఉన్న నిషేధాన్ని తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు కొనసాగుతుందని స్పష్టం చేసింది. గత సంవత్సరం డిసెంబర్ లో ప్రభుత్వం ఉల్లిపాయల ఎగుమతిపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది.

**PARL DELEGATION:**

- స్విట్జర్లాండ్ లోని జెనీవాలో జరుగుతున్న అంతర్ పార్లమెంటరీ యూనియన్ నూట నలభై ఎనిమిదవ మహాసభకు భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం హాజరవుతోంది. రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరి వంశ బృందానికి నేతృత్వం వహిస్తున్నారు ఇంతవరకు ఈ ప్రతినిధి బృందం అంతర్ పార్లమెంటరీ యూనియన్ రాజకీయ బృందం సమావేశానికి బ్రిక్స్ పార్లమెంటరీ సమన్వయ వేదిక సమావేశానికి మహిళా పార్లమెంటరీ వేత్తల సమావేశానికి హాజరైంది. థాయిలాండ్ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో ద్వైపాక్షిక సమావేశం జరిపి పరస్పరం పార్లమెంటరీ సహకారానికి తీసుకోగల చర్యల గురించి చర్చించింది.

**JAISHANKAR - ARTICLE 370:**

-భారత రాజ్యాంగంలో 370 అధికరణం తాత్కాలిక చర్య అని దాన్ని పొడిగించడం వల్ల జాతికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నష్టం జరుగుతోందని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్ అన్నారు సింగపూర్లో భారతీయ సంతతికి చెందిన వారితో మాట్లాడుతూ విదేశాంగ మంత్రి 370 అధికరణ నిప్పుడిగించడం వల్ల వేర్పాటువాదం హింస ఉగ్రవాద భావజాలం ఏర్పడ్డాయని అన్నారు అనేక ప్రగతిశీలకమైన చట్టాలను జమ్మూ కాశ్మీర్ లతక్కలో అమలు చేసేందుకు వీలు లేకుండా ఈ అధికరణం అడ్డుపడిందని ఇప్పుడు అధికరణం రద్దు తర్వాత మార్పు స్పష్టంగా క్షేత్రస్థాయిలో కనిపిస్తోందని ఆయన అన్నారు.

**IMD WEATHER:**

- ఎల్లుండి వరకు ఈశాన్య భారతదేశం హిమాలయ సానువుల కింద పశ్చిమ బెంగాల్ సిక్కిం రాష్ట్రాల్లో వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు పడతాయని భారత వాతావరణ శాఖ తెలియజేస్తుంది అరణాచల్ ప్రదేశ్ జమ్మూ కాశ్మీర్ లతా గిల్గేట్ బతిస్తాన్ ముజఫర్ అనేక చోట్ల ఒక మోస్తారు వర్షం మంచు కురవడం జరుగుతుందని

ఉత్తరాఖండ్ హిమాచల్ ప్రదేశ్ పశ్చిమ బెంగాల్ సిక్కింలలో కూడా వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలియజేస్తుంది జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి ఎల్లో అలెర్ట్ జారీ చేశారు ఢిల్లీ చండీగఢ్ హర్యానా ఉత్తరాఖండ్ హిమాచల్ ప్రదేశ్ రాజస్థాన్ మొదలైన చోట్ల ఈరోజు కూడా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది.

వాయువ్య భారత దేశంలో అనేకచోట్ల మైదాన ప్రాంతంలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని కూడా వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న ఐదు రోజుల్లో తెలంగాణలో 2 నుంచి 3

డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న ఏడు రోజుల పాటు

వాతావరణం పొడిగా ఉంటుందని ఈ రోజు తెలిపింది. గత 24

గంటల్లో రాష్ట్రంలో ఒకటి, రెండు చోట్ల వర్షం కురిసిందని తెలిపింది.

నిన్న ఆదిలాబాద్ లో గరిష్టంగా 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత

నమోదైంది.

**PREZ-PM HOLI:**

- రేపు హోలీ పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు హోలీ ఎంతో చైతన్యవంతమైన ఆనందంతో కూడుకున్న పండుగ అని దీనివల్ల ప్రజల జీవనంలో ఆశ ఉత్సాహం నిండుతాయని అన్నారు హోలీలో ఉన్న వివిధ వర్ణాలు మన దేశ వైవిధ్యానికి సంకేతం అని అంటూ ఈ పండుగ వల్ల ప్రజల మధ్య ప్రేమ సమైక్యత సౌభ్రాతృత్వం మరింతగా పెరుగుతాయని అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త శక్తిని ఉత్సాహాన్ని తీసుకురావాలని ఆకర్షించారు.

KRMB:
-జూన్ 15 నాటికి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు సంబంధించి మరమ్మత్తులు పూర్తి చేయాలని క్రిష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు-కేఆర్ఎంబీ ఆదేశించింది. కాగా..ప్రాజెక్టు భద్రత, నిఘా పర్యవేక్షణను సీఆర్ పీఎఫ్ కు అప్పగించింది. కాగా..గత పది సంవత్సరాల నుంచి నాగార్జున సాగర్ జలాశయ మరమ్మత్తు నిర్వహణను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోంది. గత నాలుగు నెలలుగా మాత్రం నీటి పారుదల అధికారులు జలాశయ నిర్వహణలో పరిమితంగా జోక్యం చేసుకుంటున్నారు. కాగా..జలాశయంలోని ఆంధ్రప్రదేశ్ లో విస్తరించిన భాగం యొక్క మరమ్మత్తును తామే నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ పట్టుబడుతుంది. ఈ నేపథ్యంలో సీఆర్ పీఎఫ్ బలగాలతో డ్యామ్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

JOIN:
-మాజీ వైమానిక దళాధిపతి ఆర్ కేఎస్ బదోరియా, వైఎస్ ఆర్ సీపీ ఎం.పి వెలగపల్లి వర ప్రసాదరావు ఈ రోజు న్యూఢిల్లీలో బీజేపీలో చేరారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే, కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ సమక్షంలో ఇరువురు నాయకులు పార్టీలో చేరారు.

died:
-ప్రసిద్ధ రంగస్థల సంస్థ అయిన ఖాదర్ అలీ baig ఫౌండేషన్ అధ్యక్షురాలు రజియా బైగ్ ఈ ఉదయం హైదరాబాదులో మరణించారు రంగస్థల నాటక పునరుద్ధరణకు ఆమె ఎంతగానో కృషి చేశారు ఆమె అంత్యక్రియలు రేపు నగర్ ఫస్ట్ లెసన్

అనేకమంది కళాకారులు వివిధ రంగాలకు చెందిన వారు ఈ సందర్భంగా ఆమెకు నివాళి అర్పించి Padmashri Mohd. Ali Baig. సహా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

CONGREES:
- పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ఏప్రిల్ మొదటివారంలో హైదరాబాద్ నగర శివారులోని తుక్కుగూడలో భారీ బహిరంగ సభతో ప్రచారం ప్రారంభించనుంది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఈ సభలో పాల్గొని మేనిఫెస్టోను విడుదల చేస్తారు. పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన తర్వాత జరుగుతున్న మొదటి ఎన్నికల సభ ఇదే కానుంది. ఈ సభలో మరికొంతమంది ఏఐసీసీ నాయకులు పాల్గొనే అవకాశం ఉంది.

TB Day:
-క్షయ వ్యాధి కారకమైన బ్యాక్టీరియం ను కనిపెట్టిన రోజు అయిన మార్చి 24వ తేదీన ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా క్షయ వ్యాధి నివారణ దినోత్సవం జరుపుకుంటారు. క్షయ వ్యాధి గురించి, వ్యాధి వ్యాప్తి నివారణ గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ దినోత్సవ సందర్భంగా అనేక కార్యక్రమాలు జరుగుతాయి. క్షయ వ్యాధికి కారణమైన బ్యాక్టీరియం మైకో బాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. మూత్రపిండాలు వెన్నుపూస మెదడు వంటి ఇతర భాగాలను కూడా టిబి ప్రభావితం చేయవచ్చు. బలహీనపడిన రోగనిరోధక వ్యవస్థ మధుమేహం పోషకాహార లోపం, పొగకు వినియోగం వంటివి వ్యాధి మరింతగా ముదిరెందుకు దోహదం చేసే అంశాల్లో ఉన్నాయి. ఇదిలా ఉండగా భారత్ లో వయోజనులపై టీబీ వ్యాక్సిన్ క్లినికల్ ప్రయోగాలను

ప్రారంభించినట్లు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రకటించింది మానవ శరీరంలోని జన్యు కణాల నుంచి తీసిన తొలి vaccine ను ఆ సంస్థతో కలిసి ప్రయోగాలు నిర్వహిస్తున్నామని భారత బయోటెక్ ఒక ప్రకటనలో తెలిపింది.

**RUSSIA MOURNING:**

-Russiaలో ఉగ్రవాద దాడిలో 133 మంది మృతుల పట్ల గౌరవ సూచకంగా ఈరోజు జాతీయ సంతాపం పాటిస్తున్నారు. మాస్కోలో ఒక సంగీత కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఉగ్రవాదులు కల్పులు జరిపిన సంగతి శ్రోతలకు తెలుసు. దేశంలో పతాకాలను అన్నిచోట్ల అవనతం చేశారు అనేక కార్యక్రమాలను రద్దుచేగా టీవీ ఛానల్ లో కూడా సంతప సందేశాలు వినిపిస్తున్నారు క్రోకస్ సిటీ హాల్లో సాయి దుండగులు ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో 1040 మందికి పైగా గాయపడ్డారు అనంతరం ఉగ్రవాదులు ఈ భవంతికి నిప్పంటించారు ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ తానే ఈ దాడి జరిపినట్లు ప్రకటించింది.

**FIFA QUALIFIER CANCELLED:**

-ఉత్తర కొరియాలోని pyongyang లో మంగళవారం నాడు జరగవలసిన ప్రపంచ కప్ ఫుట్బాల్ క్వాలిఫైయర్ మ్యాచ్ను రద్దు చేస్తున్నట్లు ఫిఫా ప్రకటించింది. ఉత్తరకొరియా ప్రత్యామ్నాయ వేదికను ధ్రువీకరించని కారణంగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వెబ్సైట్లో ప్రకటించింది తాను ఈ మ్యాచ్ నిర్వహించలేనని ఉత్తర కొరియా వేదికగా మ్యాచ్ జరగలేదని ఆదేశం ప్రకటించిన అనంతరం ఫిఫా ఇ నిర్ణయం తీసుకుంది.

జపాన్ ల అంటూ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ఉత్తర కొరియాకు ఏర్పడ్డ ఆందోళన నెల మధ్య మ్యాచ్ రద్దు చేసినట్లు భావిస్తున్నారని ఫిఫా వర్గాలు తెలియజేస్తాయి.

**REV. EVE. IPL:**

-ఐపీఎల్ క్రికెట్ ఈరోజు జైపూర్ లోని సవాయి మాన్సింగ్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ జట్టు లక్నో సూపర్ జాయింట్స్ జట్టుకు నాలుగు పరుగుల విజయలక్ష్మి నిర్దేశించింది. ఇంకొద్ది సేపట్లో జరగనున్న మరొక మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్ ముంబై ఇండియన్స్ జట్టుతో అహ్మదాబాద్ లో తలపడుతుంది రేపు బెంగళూరులో జరిగే మ్యాచ్లో రాయల్ ఛాలెంజర్స బెంగళూరు జట్టు పంజాబ్ కింగ్స్ తో ఆడుతుంది.

--ఎస్.ఎస్.డి